

న్యాయవాదులకు సాయం అందజేత

నెల్లూరు :ప్రభుత్వం వైఎస్ఆర్ లా నేస్తం కార్యక్రమం ద్వారా యువ న్యాయవాదులకు ఆర్థిక భరోసాను కల్పించనుందని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ తెలిపారు. వైఎస్ఆర్ లా నేస్తం కార్యక్రమం ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి జులై మాసం నుంచి డిసెంబరు వరకు ఆరు నెలల కాలానికి నెలకు రూ. 5 వేల వంతున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,807 మంది రూ. 7.99 కోట్ల నగదును సిఎం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో బటన్ నొక్కి సాయాన్ని అందజేసే కార్యక్రమం ప్రారం భించారు. సోమవారం నగరంలోని ఎస్ఆర్ శంకరన్ వి.సి హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, కార్పొరేషన్ అడిషినల్ కమిషనర్ ప్రసాద్‌రావు హాజరయ్యారు. జిల్లాకు సంబంధించి 141 మంది యువ న్యాయవాదులకు రూ.42.30 లక్షలు జమ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాథ్

వర్షమొస్తే క'న్నీళ్లు' మిగులుతున్నాయి..!

పాలకుల నిర్లక్ష్యం నగర ప్రజలకు అవస్థలు - ఇరిగేషన్ కాలువల ఆక్రమణలు

నెల్లూరునగరం దినదినాభివృద్ధి చెందుతోంది. భారీ అపార్ట్‌మెంట్స్, శివారు ప్రాంతాల అభివృద్ధి, భారీ భవనాలు ఏర్పాట్లు సాగుతున్నాయి. విశాఖ తర్వాత వేగంగా నెల్లూరు ముందుకు సాగుతోంది. డ్రెయిన్లు, రోడ్లు, మాస్టర్ ప్లాన్ ప్రకారం నగరం అభివృద్ధి చెందాల్సి ఉంటుంది. ప్రస్తుతం నగరంలో ఎక్కడా సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేదు. చిన్నపాటి వర్షానికే నగరం అతలాకుతల మవుతోంది, తూర్పు, పడమర ప్రాంతాలను రాకపోకలు నిలిచిపోతున్నాయి. 2015లో ఒకసారి నెల్లూరు నీరు ముంచేంది. అప్పుడు ప్రభుత్వం కారణాలు అన్వేషించింది. సమస్య పరిష్కారం కోసం చూస్తామని ప్రభుత్వాలు చెప్పినా ఫలితం లేదు. ఇరిగేషన్ కాలువ, డ్రెయినేజీ వ్యవస్థలు మూసేయడంతో నీరు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. వర్షమొస్తే కన్నీళ్లే మిగు లుతున్నాయి.

నీటిలో ఉన్న గృహాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

వర్షమొస్తే నగర ప్రజలకు కన్నీళ్లు మిగులుతున్నాయి. కొందరు వ్యక్తులు చేసిన తప్పులు, సాధారణ, మధ్యతరగతి , పేదలకు కష్టాలు, కన్నీళ్లు తెచ్చిపెడుతున్నాయి. పాలకులు ఎవరైనా ఆక్రమణలదారులను ప్రోత్సహి స్తుండడంతో ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయి. వందేళ్ల క్రితం మున్సిపాలిటీ ఏర్పాటు చేసినప్పటి నుంచి డ్రెయినేజీ వ్యవస్థలో ఎలాంటి మార్పులు రాలేదు. నగరంలో జనాభా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు పిల్లల చదువులు, వ్యాపారాల కోసం నగరానికి వస్తున్నారు. కారణంగా నగరం విస్తారణ పెరిగింది. శివారు ప్రాంతాలతోపాటు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగా పెరిగాయి. ఇరిగేషన్ కాలువను పూడిస్తే ఎక్కడపడితే అక్కడ అపార్ట్‌మెంట్స్ వెలుస్తున్నాయి.అల్లీపురంలో ఇరిగేషన్ కాలువ పూడ్చేసి రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఫిర్యాదుచేసినా ఇప్పటికీ పట్టించుకున్నవారు లేరు. నెల్లూరు నగరంలో ప్రధానమైన ఇరిగేషన్ కాలువలు దాదాపు మూసేశారు. 10 నుంచి 30 అడుగులుండే కాలువ పిల్లకాలువులుగా కేవలం 5 నుంచి 10 అడుగులకు కుదించేసి నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందులో ఇరిగేషన్ అధికారులు పాత్ర ఉంది. కాలువపై నిరుపేదలు ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేస్తే గగ్గోలు పెట్టే రాజకీయ నేతలు, అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పెద్ద పెద్ద వ్యాపారులు అక్రమణ చేసి భారీ బిల్డింగ్‌లు నిర్మిం చుకుంటున్నారు.

2015 చరిత్ర మరిచారా...!

నెల్లూరు నగర పరిస్థితి అప్పుడప్పుడు కనిపిస్తోంది. చిన్నపాటి వర్షం వస్తే నెల్లూరు నగరంలోని తూర్పు, పడమర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ముత్తుకూరు గేట్, మాగుంటలేవుట్, విజయమహల్ గేట్, ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జీలు మునిగిపోతున్నాయి. 2015లో భారీ వర్షాలు, వరదలు కారణంగా నెల్లూరునగరం మునిగిపోయింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మూడు రోజులు నెల్లూరులో మకాం పెట్టారు. 30 మంది ఐఎఎస్ అధికారులు, మూడు వేల మంది విఆర్ఒలు, సర్వేయర్లు, తహశీల్దార్లు నెల్లూరులో పర్యటించి, కారణాలు అన్వేషించారు. రోడ్లు మార్కింగ్ చేశారు. ఇరిగేషన్ కాలువల, డ్రెయినేజీలు మూసేశారని, ఇందులో పెద్ద పెద్దల వ్యాపారులున్నాయని తేల్చారు. అందుకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని తేల్చారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.మాట మరిచి పోయారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో ఆ నిర్ణయం పక్కన పెట్టేశారు.

మళ్లీ మళ్లీ అదే పరిస్థితి..!

మిచాంగ్ తుపాన్ కారణంగా నెల్లూరు నగరంలో భారీ వర్షాలు కురిశాయి. ఒక్క రోజే 243 మిమి వర్షం కురిసింది. మూడు రోజులు ఎడతెరిపిలేకుండా వర్షాలు రావడంతో నగరం అతాలకుతలమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నిరుపేదలుంటే అన్ని కాలనీల్లో నీరు చేరాయి. ఇళ్లలోకి నీరు వచ్చి టివి, ఫ్రిజ్, సోఫా, అన్ని వస్తువులు నీటిలో మునిగిపోయాయి. వేలాది రూపాయలు నష్టపోయారు. ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి పరిహారం అందలేదు. ఏళ్ల నుంచి కష్టపడ్డ కష్టం నీళ్లపాలైంది. మాగుంట లేవుట్ వంటి ధనికులుండే ప్రాంతంలోనూ డ్రెయినేజీ వ్యవస్థ లేకుండా నీటిలో మునిగిపోయాయి. ఇప్పటి నగరం కుదుటపడలేదు. చిన్నపాటి వర్షం కూడా తట్టుకోలేని స్థితిలో నగరం ఉందంటే పాలకుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యంగా కనిపిస్తోంది.

ఇళ్ల మధ్య చెరువును తలపిస్తున్న వర్షపునీరు

తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

అఖిలపక్ష నాయకులు -14న చలో కలెక్టరేట్

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నిన్న మొన్నటి దాకా వర్షాలు లేక రైతాంగం నష్టపోయి అల్లాడుతుంటే కరువు మండలాలుగా ప్రకటించమని ఎన్నో ఉద్యమాలు చేసినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండి వైఖరి అవలంభించిందని అఖిలపక్ష నాయకులు విమర్శించారు. తాజాగా మిచాంగ్ తుపాన్ బాధిత రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య టిడిపి జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం మోహనరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వరద బీభత్సం వల్ల రైతులు, చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. చేతికి అందాల్సిన తుపాన్ వల్ల నీటి ప్రవాహంలో కొట్టు కపోయింద న్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఇవాళ కష్టాలు పాల య్యారన్నారు. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. తుపాన్ వల్ల నష్టపోయిన సామాన్య ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు .లేనిపక్షంలో రైతు సంఘాలు పోరాటం చేస్తాయని హెచ్చరించారు. తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలని కోరుతూ ఈనెల 14వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పుల్లయ్య, దర్గా బాబు, రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి, శానవాజ్, చెంగయ్య సిపిఐ నగర సహాయ కారదర్శి సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఆంజనేయులు ఉన్నారు.

మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మిచాంగ్ తుఫాన్ బాధిత ప్రజల ఇబ్బందులు వైసిపి ప్రభుత్వానికి పట్టడం లేదని సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఎం, వ్య వసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో ధర్నా జరిగింది. మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, పచ్చ మధు, మారుబోయిన రాజాలు మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకొనే విష యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దెబ్బతిన్న నారుమళ్లకు ఎకరాకు రూ. 30 వేల చొప్పున ఇవ్వాలన్నారు. ఆక్వా రైతాంగాన్ని ఆదుకోవాల ని అన్నారు. పూర్తిగా దెబ్బతి న్న ఇంటికి రూ. 25 వేలు, పా క్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రూ. 15 వేలు, నీటమునిగిన ఇళ్లకు రూ. 10 వేలు, తుఫాను తాకి డికి గురైన మండల ప్రజలకు రూ. 5 వేలు చొప్పున నష్టపరి హారం పంపిణీ చేయాలని వా రు డిమాండ్ చేశారు. అనంతరం డి ప్యూటీ తాసిల్దార్ శివయ్యను కలిసి వినతి పత్రం అందజేశా రు. ధర్నాలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాల్తి రెడ్డి రమణమ్మ, బండి శౌరి, ఈ పూరు లక్ష్మయ్య, వెంకట సుబ్బయ్య, రమణమ్మ, సతీ ష్, సౌజన్య ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ప్రజా సంపద దోపిడీ :జనసేన

. ప్రజాశక్తి నెల్లూరు అర్బన్ :పేదలకు హౌస్ ఫర్ ఆల్ కింద కేటాయించిహాల్సిన ఇళ్ల స్థలాలను స్థానిక నాయకులు కబ్జా కోరల నుంచి కాపాడాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం స్పందనలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,కేఎస్సెస్ జిల్లా అధ్యక్షులు సుధా మాదవ్, జిల్లా జనసేన జిల్లా సంయుక్తకార్యదర్శి ప్రశాంత్ గౌడ్,షాజహాన్, ఖలీల్, కేశవ, మౌనిష్ ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

కందుకూరు :మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఎఐటియుసి, వై.ఎస్.ఆర్.టి.యు. సి,టిఎస్‌టియుసి స్వతంత్ర కార్మిక సంఘాలు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాడ్డాయి. ఈనెల 27వ తేదీన మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఎఐటి యుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం బయట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలసి ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ ఔట్ సోర్స్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికులకు ఇచ్చే హెల్త్ కార్డులను అమలు చేయాలని తదితర డిమాండ్లతో సమ్మె జరుగుతుందన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు కాకుమాని రవణమ్మ, ఉపాధ్యక్షులు పులి నాగేశ్వరరావు, నాయకులు మహేంద్ర, పారిశు ద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేసుత్న నాయకులు

ప్రభగిరిపట్నంలో మైనింగ్‌కు అనుమతులు సరికాదు

ప్రజాశక్తి -పొదలకూరు :101 బావులు, నూటొక్క దేవాలయాలు ,కోనేరులతో చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీకష్ణదేవరాయల సామంత రాజు ప్రభాకర వర్ధనుడు ఏలిన ప్రభగిరి పట్నంలో మైనింగ్‌కు అనుమతులు ఇవ్వొద్దని, ఇచ్చిన వాటిని రద్దు చేయాలని ప్రభగిరిపట్నం గ్రామస్తులు సోమవారంకలెక్టర్ వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గతంలో మైనింగ్ జరిపి చారిత్రాత్మకమైన కొండలను ఇప్పటికే ధ్వంసం చేశారన్నారు. గ్రామస్థులం ఎంత గగ్గోలు పెట్టిన మైనింగ్ ప్రక్రియ ఆపలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈనెల 23న జరిగే ప్రజాభి ప్రాయ సేకరణకు హాజరుకావాలన్నారు. ఇప్పటికైనా ప్రభగిరి పట్టణంలో మైనింగ్ ను పూర్తిస్థాయిలో రద్దు చేసి, గ్రామ ప్రజలను, వన్య ప్రాణులను పశువులను ,రక్షించాలని కోరారు.

'ఇంటూరి'కి ఆత్మీయ స్వాగతం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 7వ వార్డు మహమ్మదీయ మసీదు, విక్కిరాలపేట రోడ్డుకు తూర్పు వైపున ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు సోమవారం నిర్వహించారు. గతంలో వైసిపికి జైకొట్టిన పలువురు ముస్లిం సోదరులు, ఇంటూరిని తమ ఇంటికి సాదరంగా ఆహ్వానించి మద్దతు తెలిపారు.. అనంతరం పార్టీ నాయకుడు షౌకత్ ఇంట్లో జరిగిన దువా కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొనగా, మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, రూబీ, ఖాదర్ బాషా, ఖలీల్, యూనిస్, వహీద్, జమీర్, ఖలీల్, భాషావలి, అస్మత్ భాయ్, ఖర్దుస్ ఫరీద్, షాకీర్, ఆర్ఎంపీ నజీర్, కోటేశ్వరరావు అల్లం వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, చంటి, జియావుద్దీన్, కరిముల్లా ఫాజిల్, గౌస్ బాషా, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : హైకోర్టు ఉత్తర్వులు అమలు జరిపి తమ భూములు తమకు స్వాధీనపరిచి ఆన్‌లైన్ చేయాలని కరేడు గ్రామ దళితులు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద్ మోహన్, కరేడు ఉన్నారు.

మాజీ సర్పంచ్ 'మల్లవరపు' మృతి

ఉలవపాడు : మండలంలోని వీరేపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ మల్లవరపు వెంకటేశ్వర్లు సోమవారం తెల్లవారు జామున మతి చెందారు. ఆయన మతికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాల సింగారెడ్డి, వీరేపల్లి గ్రామ మాజీ సర్పంచి, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు తదితరులు వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

దౌర్జన్యాలను సహించం..

నెల్లూరు అర్బన్ :వైసిపి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లుగా దౌర్జన్యాలు, దోపిడీలు చేస్తుందని, వాటిని చూస్తూ ఊరుకోమని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంటే జైల్లో పెట్టడం వైసిపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. తక్షణమే నాదెండ్ల మనోహర్‌ను విడుదల చేయాలన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మున్వర్ , మండలా ధ్యక్షులు జగదీష్ రెడ్డి, మాధవ్ , నగర డివిజన్ ఇన్‌ఛార్జులు, సుల్తాన్ బాషా, పవన్ ఉన్నారు.

నిమ్మ రైతులను ఆదుకోవాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని నిమ్మ రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమ వారం ఆయన మండలంలోని బిరుదవోలు, కల్యాణపురంలో తుఫాను వల్ల నష్టపోయిన నిమ్మతోటలను పరిశీలించారు. పూల చంద్రశేఖర్ మాట్లాడుతూ నిమ్మరైతులు ఒక్కొక్కరు ఎకరాకు రూ. 2లక్షలు పెట్టుబడిపెట్టి నష్ట పోయారన్నారు. ప్రభుత్వం కనీసం ఎకరాకు 1లక్షరూపాయలైనా ఇవ్వాలని డిమండ్ చేశారు. తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ పంటా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడారు. మండల ప్రెసిడెంట్ విజయబాబు ఉన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

పొదలకూరు : తుపాన్ కారణంగా చేనేతలకు నష్టం వాటిల్లిందని, మగ్గాలు తడిచి బూజుపట్టాయని వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జాతీయ చేనేత ఐక్యవేదిక జాతీయ కార్యవర్గ సభ్యులు చింతగింజల సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడ జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత ప్రధాన వత్తిగా ఉన్న నారాయణ రెడ్డి పేట, ములుముడి,సౌత్ మోపూరు, కోవూరు,, పాటూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, హసనాపురం, ఎ.ఎస్ పేట, కావలి, యడవల్లి, వింజమూరు, చెన్నూరు వడ్డిపాలెం, మినగల్లు, జమ్మవరం కసుమూరు, కురిచెర్లపాడు, మడమనూరు, మనుబోలు. పొదలకూరు, తాటిపర్తి, నేదురుమల్లి గ్రామాల్లో నూలు తడిచి చేనేతలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు.

రూ.4455 కోట్ల మైనింగ్ దోపిడీ చేశారు..

అధికారులు చెప్పినా ఫలితం లేదు : సోమిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు జిల్లాలో సుమారు రూ.4455 కోట్లు మైనింగ్ దోపిడీని వైసిపి నేతలు చేశారని, అధికారులకు చెప్పినా ఫలితం లేదని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడారు. ఇక్కడ జరిగిన అవినీతిని అధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. బ్రోకర్లను పెట్టుకొని సిలికా, క్వార్ట్జ్‌లో వేల కోట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దోచు కుంటున్నారని విమర్శించారు. కోర్టు ఉత్తర్వులున్నా లెక్క చేయకుండా పొదలకూరు మండలంలో యథేచ్ఛగా క్వార్ట్జ్ మైనింగ్ సాగుతుందన్నారు. మంత్రి స్వగ్రామంలో క్వార్ట్జ్ మైనింగ్ . అక్రమ మైనింగ్‌ను మంత్రి ఆపలేకున్నారన్నారు. మైనింగ్‌తో సంబందంతో ఉన్న ఎవరిని వదిలిపెట్టే పరిస్థితి లేదన్నారు. అందరినీ జైలుకు పంపే రోజు దగ్గరలో ఉందన్నారు. దేశంలో ఇప్పటి వరకు ఓబులాపురం ఐరన్ మైనింగ్, మరొకటి మదుకోడా బొగ్గు స్కామ్ కాగ, ఇప్పుడు నెల్లూరులో జరుగుతున్నది మూడో కుంభకోణమన్నారు. ముఖ్యమంత్రి వల్లే ఇంతటి పేరు వచ్చిందన్నారు. సిలికా మైనింగ్ దోపిడీని గుగూల్ లోకేషన్ మ్యాప్‌లతో సహ బయటపెట్టామన్నారు. ఎపిఐఐసి, టికెటి, దేవాదాయ, ప్రభుత్వ సిజెఈజెడ్ భూములతో సహ సొనకాలువల్లోని ఇసుక ఎత్తిసిన స్కామ్‌ను సంపూర్ణ ఆధారాలతో సహా వెలుగులోని తెచ్చామన్నారు. ఈ స్కామ్‌పై తిరుపతి కలెక్టర్, మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మైనింగ్ డైరెక్టర్, ఎసిబి,సిఐడి, గూడూరు ఆర్‌డిఒ, ఇతర అధికారులకు చెప్పినా ఫలితం లేదన్నారు. గూడూరు డివిజన్‌లో 81 మైన్లను గాను ప్రభుత్వం 22 మాత్రమే ఉన్నాయన్నారు. 81 మైన్లు 2 వేల ఎకరాల్లో విస్తరించి ఉండగా, ప్రభుత్వం వర్కింగ్‌లోని 22 మైన్లు 760 ఎకరాల్లో విస్తరణలో ఉన్నాయని తెలిపారు. అవి కాకుండా మరో 3 వేల ఎకరాల్లో సిలికాను అక్రమంగా ఎత్తేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వంలో మైనింగ్ యజమానులకు నిబంధల ప్రకారం వ్యాపారం చేసుకోడానికి అవకాశం ఉండేదన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే మైనింగ్ యజమానులకు రూ. 371 కోట్లు పెనాల్టీ విధిం చారన్నారు. గ్రావెల్స్ దందాలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఉన్నారని విమర్శించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరుగుతోన్న మైనింగ్ అక్రమాలు బయట పెట్టడానికి సీనియర్ ఐఎఎస్ అధికారిని నియమిం చాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

నర్సింగ్ విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : సేవారంగంలో పని చేసే వృత్తిదారులు ధన్యులవుతారని ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.ప్రకాష్ బాబు పేర్కన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో సరోజినీ నర్సింగ్ కాలేజీ రెండో బ్యాచ్ విద్యార్థులనుద్దేశించి సోమవారం ఆయన ప్రసంగించారు. నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి యూరప్, అమెరికా లాంటి దేశాలలో చాలా డిమాండ్ ఉందని, వారి అంకితభావం సేవలను బట్టి జీతభత్యాలు లక్షల్లో ఉంటాయని ప్రకాష్ వెల్లడించారు. వైద్యరంగంలో విద్యార్థులు ఆది నుంచి అనుమానాలను నివృత్తి చేసుకునే అలవాటు ప్రగతి మార్గమన్నారు. "సర్వీస్ ఫస్ట్, ఇన్ కమ్ నెక్స్ట్" అనే దక్పథంతో వత్తిని నిర్వర్తిస్తే అనూహ్యమైన గుర్తింపుతో మదర్ థెరీసా లాంటి వారి ఆదర్శకులవుతారని ప్రకాష్ పేర్కొన్నారు. రక్తదానం పై వున్న అపోహలను తొలగించుకొని తోటి వారిని ప్రోత్సహించాలన్నారు. రక్తదానం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సైన్స్ చెబుతున్న తీరును పలు ఉదాహరణలతో వివరించారు. 18 సంవత్సరాల దాటిన వారే వరైనా ప్రతి నాలుగు నెలలకోసారి రక్తదానం చేయడం శ్రేయోదాయకంగా ప్రకాష్ అభివర్ణించారు. కాలేజీ కరస్పాండెంట్ రామయ్య మాట్లాడుతూ ప్రతి భాగంలో తాము,తమ విద్యార్థులు అగ్రగామిగా ఉండటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ లాంటి విభాగాలలో కూడా ప్రకాశం విద్యార్థులు టాప్ లో ఉండడం తమకు గర్వకారణమన్నారు. టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ వత్తిలో సేవకు ప్రాధాన్యమిస్తే అంచనాలను మించి ఆర్జన ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి .హెచ్ .రవి కుమార్,వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, సరోజినీ దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ పర్యవేక్షకులు జి.ప్రసాద్, టి.జ్యోతి, కే.సోనీ, ఎన్.మదుల పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు :యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మున్సిపల్ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దశల వారీ పోరాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ జిల్లా కమిటీ పేర్కొంది. సోమవారం యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు బదిలీలు నిర్వహించాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ దరఖాస్తులు కొత్త డిడిఓ లకి పవర్స్ కల్పించాలని,ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా మున్సిపల్ ఉపాధ్యాయుల అపరిస్కత సమస్యల సాధన కోసం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు దశలవారి పోరాట కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి శేషులు, జి . వి.చలపతి శర్మ అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, నగర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహులు, రవికాంత్ సనావుల్లా ఉన్నారు.

జిజిహెచ్‌లో రికార్డుల పరిశీలన

నెల్లూరు :ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని టిహెచ్, పిహెచ్ వార్డులను విజయవాడ వైద్య ఆరోగ్యశాఖ లెప్రసీ విభాగం డైరెక్టర్ డాక్టర్ పద్మావతి సందర్శించారు. సోమవారం నగర పర్యటనకు విచ్చేసిన లెప్రసీ విభాగం డైరెక్టర్ జిజిహెచ్‌లోని పలు వార్డులను తనిఖీ చేసి అనంతరం రికార్డులను పరిశీలించారు. డిఎన్ఎంఓ డాక్టర్ సురేంద్రబాబు, ఫిజియోథెరపిస్టు నరసింహులు, రంగనాయకులు ఉన్నారు.

తుపాన్ బాధితులకు సాయం

నెల్లూరు అర్బన్ : మిచాంగ్ తుపాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ప్రభుత్వం ఆర్థిక సాయంతోపాటు నిత్యవసర సరుకులను అందిస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు సోమవారం నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తుపాన్ బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2,500ల నగదు, 25 కేజీల బియ్యం, ఒక్కొక్క కేజీ చొప్పున కందిపప్పు పంపిణీ చేశారు.

రాజ్యసభలో 'విపిఆర్' ప్రశ్నలు

నెల్లూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం పార్లమెంటులోని రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రంలోని కడప విమానాశ్రయంలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్(ఎఫ్టిఐ) ఆమోదించబడిందా?, ఒకవేళ ఆమోదిస్తే దాని పనితీరు వివరాలు తెలియజేయగలరని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయమంత్రి డాక్టర్ వీ.కే. సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.

విద్యుత్ లైన్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పంచాయతీల నిధులు ప్రభు త్వం దారి మళ్లించిన విషయం తెలిసిందే. దీంతో జీతాలు లేక తాత్కాలిక సిబ్బంది విధులకు ఎగనామం పెట్టారు. ఈ నేపథ్యంలో సంభవించిన మిచాంగ్ తుపాన్ ధాటికి గ్రామంలో నెలకొన్న అంధకారాన్ని తొలగించేందుకు సిబ్బంది అందుబాటులో లేకుండా పోయారు. దీంతో చేసేది లేక సాక్షాత్తు సర్పంచ్ విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేపట్టారు. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం పంచాయతీలో తుఫాన్ దెబ్బకు వీధి లైట్లు వెలగలేదు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వరిగొండ పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టారు. శ్రీధర్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. కానరాని సీజనల్ వ్యాధులకు అపరిశుభ్రతే కారణం అని అయన తెలిపారు. పచ్చదనం, పరిశుభ్రతతో వ్యాధులు దూరమవు తాయన్నారు. వరిగొండ పంచాయతీల్లోని వీధు ల్లోని చెత్తచెదరాలను జెసిబి యంత్రాలు, ట్రాక్టర్ల ద్వారా తరలించారు.

జనం కోసం జనసేన..

నెల్లూరు అర్బన్ :నెల్లూరు నగరంలోని స్థానిక 8వ డివిజన్‌లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా సోమవారం తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. అనంతరం నగర అధ్యక్షుడు సుజయ్ బాబు మాట్లాడారు. డివిజన్ ఇంచార్జ్ గల్లా లోకేష్ , నగర కార్యదర్శిలు శ్రీనివాస్ ముదిరాజ్ , వినయ్, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు : జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్ఒ లవన్న, జెడ్‌పి సిఇఒ చిరంజీవి, జిల్లా సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, డిఎస్ఒ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి నాగరాజు,పిడి ఐసీడీఎస్ హేనా సుజాన్, బీసీ,ఎస్సీ, మైనారిటీ ఆఫీసర్స్ వెంకటయ్య, రమేష్,పరిమళ, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇరిగేషన్ ఎస్ఈ కష్ణ మోహన్ ఉన్నారు.

'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ'

పొదలకూరు :రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిలో రోజురోజుకు రాక్షసత్వం పెరిగిపోతుందని మాజీ మంత్రి రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని వావింటపర్తి గ్రామంలో " బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి సానుభూతిపరులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి నాయకులు దావా పెంచలరావు, తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి. మల్లికార్జున్ నాయుడు, ఒక్కయ్య నాయుడు, నెట్టెం పెంచలయ్య, నెట్టెం పవన్ ,పులిపాటి దశరథ రామయ్య చౌదరి, కట్టా వెంకటయ్య, నలగట్ల.వెంకటేశ్వర్లు, కుంకు.శ్రీనివాసులు, నెట్టెం వెంకటరత్నం, గొర్రిపర్తి.వెంకట కష్ణయ్య, కాకర్ల.గంగాధర్, బాల కష్ణయ్య ఉన్నారు.

క్రీడా పోటీలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 'ఆడుదాం ఆంధ్ర'లో భాగంగా 15వ తేదీ నుండి ఆటల పోటీలు సచివాలయ పరిధిలో ప్రారంభమవుతాయని ఆత్మకూరు ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. సోమవారం మండలంలోని మహిమలూరు క్రీడల నిర్వహించేందుకు క్రీడా ప్రాంగణాన్ని సందర్శించారు. పోటీలలో ఔత్సాహికంగా క్రీడాకారులు పాల్గొని క్రీడలను జయప్రదం చేయాలని కోరారు. సర్పంచ్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రావు, పిఇటిలతో కలిసి గ్రౌండ్‌ను పరిశీలించారు.

సంకల్ప యాత్రపై అవగాహన

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని రాజువారి చింతలపాలెం పంచాయతీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై రాజువారి చింతలపాలెం గ్రామ సర్పంచ్ పెమిడి రాజేంద్ర ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ ఎ వి రామారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపిఎం కాంతారావు, అగ్రికల్చర్ ఎ లలిత, ఎపిఒ వెంకయ్య, హార్టికల్చర్ ఆఫీసర్ ఎం సుధమయి, సర్వేయర్ వాచి పిహెచ్‌సి డాక్టర్ ప్రతిమ, ఆదిసాల్ సిడిపిఒ శారద, పంచాయతీ కార్యదర్శి సుమన్, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం పెరుగుతుందని ఎంపిడిఒ శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన కల్పించారు. ఎంఇఒ రహీమ్, మండల ఆర్ డబ్ల్యుసి ఎఇ జగదీష్, మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, ఎపిఎం వెంకటసుబ్బయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధిక, ప్రసన్న తదితరులున్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని భవిత సెంటర్‌లో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తూరు పంచాయతీ సర్పంచ్ వ్యాపారి నాయకులు శ్రీనివాసులు రెడ్డి కొత్తూరు ప్రెసిడెంట్ భీమవరపు వెంకటకృష్ణారెడ్డిలు విచ్చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఎంఇఒ నాయక్, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, రాంప్రసాద్, కవ్య తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆర్థికసాయం అందజేశారు. కావలి పట్టణ ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని అరుంధతీయపాలెం యువకులు సోమవారం మాలేపాటి కార్యాలయంలో కలిశారు. రాబోయే క్రిస్మస్ పర్వదినానికి చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, 31వ వార్డు ఇన్‌ఛార్జి మందల వెంకట్, పార్టీ నాయకులు కాంట్రా మహేష్, పెరం రవి బాబు, స్వర్ణ మహేష్, ఎక్కల రమేష్ మరియు అరుంధతీయపాలెం యువత అరుణ్, ఇంద్ర, సురేష్, భరత్, జస్వంత్, షామీర్, నిదిన్ తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాలు నేరం

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం మానవ హక్కుల స్ఫూర్తితో గర్భిణులకు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి డాక్టర్ రమ్య మాట్లాడుతూ గర్భస్థ శిశువుకు కూడా మానవ హక్కులు వర్తిస్తాయని, భ్రూణహత్యలు, లింగనిర్ధారణ నేరమని, ఆడ,మగ పిల్లలను సమానంగా చూడాలన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి, రామ్‌సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : తుపాను కారణంగా జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గంగపట్నం గ్రామంలో సోమవారం పాడి రైతులకు ఉచిత మేతలను కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఇందుకూరుపేట వెటర్నరీ ఎడి డాక్టర్ బి.మురళీకృష్ణ, డాక్టర్ కమల, ఆత్మా అత్తర్, సహాయకులు గంగపట్నం జగదీష్, యశ్వంత్, నాయకులు పంబాల జనార్ధన్, మహేంద్రరెడ్డి, ఫణీంద్ర నాయుడు పాల్గొన్నారు.

ప్రజాసేవలో జనసేన యువత

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త గుడి హరి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మిచాంగ్ తుపాన్ కారణంగా గంగపట్నం గ్రామంలోని మసీదు వద్ద విరిగిపడిన చెట్లను, చెట్లను జనసైనికులు ఆళ్ళ నాయక్, ఖలీల్,రియాజ్ వారి మిత్రబృందం తొలగించి ట్రాక్టర్ సహాయంతో చెట్లను తొలగించారు. గ్రామస్తులు వారికి అభినందనలు తెలియజేశారు.

నివేదిక అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన నివేదికను వరికుంటపాడు మండల ప్రెసిడెంట్ డి మహేష్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఎస్‌ఒకు సంబంధిత ఫైల్‌ను అందజేశారు. ఎపి సివిల్ సప్లయి కమిషనర్, విజిలెన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుదారి తిరుపాలు ఆదేశాల మేరకు, మండల పరిధిలోని హైస్కూల్స్, అంగన్‌వాడీ సెంటర్స్, ప్రాథమిక పాఠశాలల్లో నవంబర్ 22వ తేదీ నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర ఐసి మెంబర్ చల్లాగాలి వెంకట మోహన్ ఆధ్వర్యంలో మండల టీమ్ సభ్యులు నిర్వహించారు.

తుపాన్ బాధితుల సాయంలో అవకతవకలు

ప్రజాశక్తి-విడవలూరు : మిచాంగ్ తుపాన్ కారణంగా మండలంలో అనేక గ్రామాలు నీట మునిగాయి. బాధితులకు ప్రభుత్వం అందజేసిన సహాయం పంపిణీ అర్హులకు అందలేదని జనసేన కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి హరికుమార్‌రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనాథ్ ఆరోపించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ భానుప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను వల్ల బాధింపబడిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిధులు కేటాయించిందని అర్హులైన పేదలను నమోదు చేయకుండా అనర్హుల పేర్లను నమోదు చేసి పేద ప్రజలను మోసగించారని విమర్శించారు. కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, గుడి హరిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లా మున్నస్వామి, కోవూరు, బుచ్చి మండల అధ్యక్షులు అల్లాఫ్, మాధవ్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-కోవూరు : రైతు సంక్షేమానికి ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోవూరు మండల వ్యవసాయ అధికారి ఇందిరావతి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. కోవూరు మండలం పెద్దపాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో సోమవారం ఇటీవల తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న నారుమడులకు, నాట్లు కారణంగా నష్టపోయిన రైతులకు కేజీఎం 1638 రకం వరి విత్తనాలు 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పెళ్లకూరు కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం కందుకూరు సిడిపిఒ శర్మిష్ఠ, నెల్లూరు అర్బన్ ఎసిడిపిఒ లక్ష్మీదేవిలు ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వారిని ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో కోవూరు సిడిపిఒ జ్యోతి, ఎసిడిపిఒ అరుణ, సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

కరెంటు లేదని పెట్రోలు బంద్

ప్రజాశక్తి-కావలి రూరల్ : కరెంటు లేదని పెట్రోలు పోయడం లేదని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఈ విషయమై ధర్నా నిర్వహించి, ఆర్‌డిఒ ఓ.కె.శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ఎం.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మోటార్ల ధ్వంసంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-విడవలూరు : గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న వివాదాలు కక్షపూరితంగా మారి రైతుల పొలాల్లోని మోటార్ల ధ్వంసానికి దారి తీసింది. ఈ క్రమంలో ఓ వ్యక్తికి చెందిన బంధువుల అనుచరులకు సంబంధించిన మోటార్ల వైర్లను ధ్వంసం చేశారు. ఈ మేరకు బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత వివరాల మేరకు మురిపర్తి గ్రామానికి చెందిన శ్రీనివాసుల రాజేంద్ర, రమేష్, హరికృష్ణ వీరి మధ్య కొన్ని కారణాల వల్ల విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవలే కొన్ని మోటర్ బోర్లకు సంబంధించిన వైర్లను కట్ చేశారు. అప్పట్లో గ్రామ పెద్దలు శ్రీనివాసులు పిలిచి మందలించారు. అయితే పదిమంది రైతులకు సంబంధించిన పది మోటార్లను ధ్వంసం చేశారని రైతులు గుర్తించి శ్రీనివాసులుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. దానిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

మెట్టప్రాంత రైతాంగ అభ్యున్నతే ధ్యేయం

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ మెట్టప్రాంత రైతాంగం పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వివరించి ఆత్మకూరు నియోజకవర్గ ప్రాంత రైతులకు నీటిని అందజేస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎంఎల్ఎ సోమ వారం సోమశిల జలాశయం ఉత్తరకాలువ ద్వారా నీటి విడుదలను ఆయన ప్రారం భించారు. తొలుత జలాశయం ఉత్తర కాలువ వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నీటి విడుదలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభిం చారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడు తూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 20 రోజుల క్రితం సోమశిల జలాశయంలో 26టిఎంసిల నీటినిల్వ ఉన్న సమయంలో ఆత్మకూరు నియోజక వర్గ రైతాంగం కోసం నాలుగు టిఎంసిల నీటిని అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వివరించామని, ఆయన సహృదయంతో అన్నమయ్య నుండి 2 టిఎంసిలు, జలాశయం మిగులు జలాల నుండి ఒక టిఎంసి నీటిని నియోజకవర్గ రైతాంగానికి అందజేసేందు కు అంగీకరించి

ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి

అధికారుల కు ఆదేశాలు జారీ చేశారన్నారు. జిల్లా ఐఎబి సమావేశంలో తీర్మానించిన మేరకు ముందుగా డెల్టాకు నీటిని విడుదల చేయాలని తీర్మానించినప్పటికీ, ఆత్మకూరు నియోజకవర్గంలో 90శాతం రైతాంగం ఉండడంతో ముఖ్యమంత్రికి విన్నవించ గానే ఆయన అంగీకరించారని, అదృష్టం కొద్దీ రెండు వారాల్లో బాగా వర్షాలు కురిశాయని, దాంతో జలాశయానికి సుమారు 5 టిఎంసిల నీటి లభ్యత జరిగిందన్నారు. దాంతో అన్నమయ్య ప్రాజెక్ట్ నుంచి నీటి అవసరం లేకుండానే సోమశిల జలాశయం నుండి ఉత్తరకాలువ ద్వారా 3టిఎంసిల నీటిని, దక్షిణకాలువ ద్వారా ఒక టిఎంసి నీటిని విడుదల చేయనున్నట్లు వివరించారు. గతంలో నిర్వహించిన ఐఎబి సమావేశంలో సోమశిల జలాశయంలో 35 టిఎంసిల నీటి నిల్వ పెరిగితే దక్షిణకాలువకు నీటి విడుదల చేస్తామని తీర్మానించి ఉండడం తో మరో టిఎంసి నీటిని దక్షిణకాలువకు విడుదల చేసే అవకాశముందన్నారు. ఉత్తర, దక్షిణకాలువల ద్వారా నీటిని విడుదల చేయడంతో నియోజకవర్గంలో రైతాంగం 45వేల ఎకరాల ఆయకట్టు సాగు చేసుకోవచ్చని, గతంలో మాదిరిగానే ఈ దఫా అధిక దిగుబడులు, అధిక ధరలు వస్తాయనే నమ్మకం ఉందని, దాంతో అధికారులకు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఉత్తర కాలువ ద్వారా ఎఎస్‌పేట వరకు, దక్షిణ కాలువ ద్వారా చేజర్ల ఆఖరి వరకు నీటి విడుదల చేస్తున్నామని, రైతులు కూడా నీటిని వృథా చేయకుండా పంటలు పండించుకునే విధంగా చూడాలని కోరారు. ఉత్తరకాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి పలువురు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల భారీ వర్షాలకు భూములు పదునెక్కడంతో నార్లు వేసుకుని ఉన్నామని, నీటిని విడుదల చేయడం ద్వారా తమకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకున్నారన్నారు.

ఊహించని రీతిలో రాష్ట్రం అభివృద్ధి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎవరు ఊహించని అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేశారని నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం స్థానిక సచివాలయం బిట్ -3లో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అని కార్యక్రమం సర్పంచ్ సామ్రాజ్యం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకి సంక్షేమ పథకాలు చేర్చారన్నారు. వలంటీర్లను ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఉదయగిరి సచివాలయలో రూ.60 కోట్లు ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేశారు. రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసేందుకు అమ్మఒడి విద్యార్థి వన అనే పథకాలు ప్రవేశపెట్టినారన్నారు అదేవిధంగా రేపు జనవరి నుంచి రూ.3 వేలు పెన్షన్ అందించబోతున్నామని తెలిపారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా

మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

రాష్ట్రంలోని అనేక సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఘన మెజార్టీతో 175 సీట్లు ఆయనకు కానుకగా ఇచ్చి ఆయన చేసిన రుణాన్ని ప్రజలందరూ తీర్చుకోవాలన్నారు. అనంతరం శకునాలపల్లి సచివాలయంకు ఆడుకుందాం రా క్రీడా కిట్లును అందజేశారు. మొదటగా బ్రోచర్లను ఆవిష్కరించి బస్టాండ్ సెంటర్లో వైసీపీ జెండాను ఎగురవేశారు. జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు తాజుదుద్దీన్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గానుగుంట పల్లి ఓబుల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా, వక్ఫబోర్డ్ డైరెక్ట్ ఎస్దానీ, కార్యదర్శి ఆర్ నరసయ్య, నాయకులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయాలని వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల జలాశయం అప్రాన్, రోడ్లకు మరమ్మతులు చేయాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి సిపిఎం అనంతసాగరం మండల కమిటీ ఆధ్వర్యంలో అన్వర్‌భాషా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం వచ్చిన భారీ వర్షాల కారణంగా సోమశిల జలాశయానికి విపరీతమైన వరదరావడం వల్ల జలాశయం కింది భాగం అప్రాన్ పూర్తిగా దెబ్బతిందని, అందువల్ల జలాశయం ప్రమాద స్థితిలో ఉందన్నారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసి మళ్ళీ వరదలు వస్తే సోమశిల జలాశయం పూర్తిస్థాయిలో కనుమరుగయ్యే పరిస్థితి కలుగుతుందన్నారు. ఎంఎల్ఎ దానిపై ప్రత్యేక దృష్టి సారించి దెబ్బతిన్న సోమశిల జలాశయం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయించి జలాశయాన్ని పూర్తిస్థాయిలో మరమతులు చేయించాలని కోరారు. ఈ జలాశయం జిల్లాలో ఉండడం వల్ల జిల్లా రైతాంగానికి సాగు, తాగునీరు అందిస్తుందన్నారు. అలాగే జలవిద్యుత్ శక్తికి ఉపయోగపడుతుందన్నారు. రోడ్లపై విపరీతమైన గోతులు పడి బావులు లాగా ఉన్నాయని రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే ప్రజలకు నరకం కనబడుతుందన్నారు. ఉప్పలపాడు నుండి సోమశిలకు వచ్చే రోడ్డు విపరీతమైన గోతులతో ఉండడం వల్ల ఎంఎల్ఎ కూడా బైపాస్ మీద నుంచి రాజుపాలెం మీదుగా సోమశిల జలాశయానికి వచ్చారని రోడ్ల సమస్య ప్రత్యక్షంగా ఎంఎల్ఎ కూడా అనుభవించారన్నారు. రోడ్లు పూర్తిగా దెబ్బ తినడం వల్ల కొత్త రోడ్లు నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లోకేష్‌కు కాకర్ల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 3వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోన్న సందర్భంగా నియోజకవర్గం టిడిపి నాయకులు కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలను తెలుసుకొంటూ పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం నింపుతూ రాష్ట్రమంతా పర్యటిస్తున్న ఆంధ్రుల ఆశాజ్యోతి నారా లోకేష్ నేడు 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. కాకినాడ జిల్లా తుని లో లోకేష్ తో యువగళం పాదయాత్రలో పాల్గొని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారా లోకేష్ ఉదయగిరి నియోజకవర్గం ప్రాంత ప్రజలకు కాకర్ల ట్రస్ట్ ద్వారా సేవలందిస్తూ వారికి ఆపత్కాలంలో అండగా నిలబడడంపై కాకర్ల సురేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని నారా లోకేష్ ప్రశంసించారు.

మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి రూరల్ : ఎఐటియుసి అనుబంధ ఎపి మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర రెండవ మహాసభలు డిసెంబర్ 23వ తేదీన విశాఖపట్నంలో జరుగుతాయని, మత్స్యకారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఎపి మత్స్యకార సంఘం కన్వీనర్ పి.నాగాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహాసభల వాల్‌పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిచాంగ్ తుపాన్ వల్ల అనేక కష్ట, నష్టాలను అనుభవించారని తెలిపారు. ఈ మహాసభల్లో మత్స్యకారుల సమస్యలను చర్చించి, కొన్ని తీర్మానాలు చేయడం జరుగుతుంద న్నారు. ఎపిలోని మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చిన్ని రాజ గోపాల్, కోకన్వీనర్ కొమరి నందన్న, సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పొర్తి నాగరాజు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన దేవిస్‌పేట, నిడుముసలి, లేబూరు ప్రాంతాలను కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి వరద ముంపు ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో ఆహార, వాణిజ్య పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూస్తుందన్నారు. మండలంలో అరటి రైతులు, కూరగాయ పంటల రైతులు, వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఏ భరోసా కల్పించలేదని ఆవేదన వ్యక్తపరిచారు. తుఫాన్ ప్రభావంతో రైతులు కోలుకోలేని స్థితిలోకి వెళ్లారన్నారు. కాలవలు కూడికలు తీయక పోవడం వల్లే రైతుల నష్టపోయారని తమ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. వాణిజ్య పంటలకు ఎకరానికి

దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఇంటూరి, పోలంరెడ్డి

లక్షరూపాయల మేర రైతులు నష్టపోయారని తెలిపారు. ఇప్పటివరకు అగ్రికల్చర్‌కు సంబంధించిన ఏ అధికారి రైతులు వద్దకు వచ్చి ఎంత నష్టం వాటిల్లిందో ఎస్టిమేషన్ వేసిన దాఖలు లేవన్నారు. రైతుల బాధలు వర్ణనాతీతం అన్నారు. వారి బాధలు తమను చెల్లించి వేసేయన్నారు. తుపాన్ ప్రభావంతో జిల్లాలో అనేకమంది రైతులు తీవ్రంగా బాధింపబడ్డారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో రైతులు వైసిపి ప్రభుత్వానికి తప్పక బుద్ధి చెప్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ పరిశీలకులు పొదిలి శ్రీనివాసులు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు రావెళ్ళ వీరేంద్ర చౌదరి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిది చెముకుల కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

27నుంచి కార్మికుల సమ్మె

ప్రజాశక్తి కావలి రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు ప్రభుత్వానికి విన్న వించినా పట్టించుకోకపోవడంతో తమ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడుతున్నట్లు ఎఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య తెలిపారు. సోమ వారం కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి సమ్మె నోటీసును మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిశుధ్య కార్మికులకు అనేక హామీలివ్వడం జరిగిందని, నాలుగున్నర ఏళ్లు అయినా వాటికి పరిష్కారం మాత్రం చూపలేదన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు తీర్చాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, పట్టణ అధ్యక్షులు యేండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, ప్రభావతి, వేణు, రాజేష్, రమాదేవి, శ్రీనివాసులు, నాగరాజు, తదితరులున్నారు.

పారిశుధ్య కార్మికులనుపర్మినెంట్ చేయాలి : ఎఐటియుసి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, జాయింట్ యాక్షన్ కమిటీ మేరకు సోమవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి నాగరాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి మున్సిపల్ వర్కర్లు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నప్పటికీ చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి.హాజరత్తయ్య మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి పాదయాత్ర చేసే క్రమంలో తాము అధికారంలోకి రాగానే మున్సిపాలిటీ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇస్తామని చెప్పారన్నారు. కార్యక్రమంలో చెంచయ్య, తదితరులు ఉన్నారు.

9గంటల కరెంటు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 9 గంటల కరెంటు ఇవ్వాలని ఆదేశాలు ఉన్నా కేవలం 7గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని 9 గంటల కరెంటు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎలక్ట్రిసిటీ డిఇ కార్యాలయంలో రైతుసంఘం, ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని కానీ ప్రభుత్వం వారు రైతులకు 9 గంటల కరెంటు ఇవ్వమని ఆదేశాలు ఉన్నప్పటికీ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు కేవలం 7 గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని రైతులకు 7 గంటలు కరెంటు సరిపోవడం లేదన్నారు. కనుక తమరు ఉన్నతంగా ఆలోచించి 9గంటల కరెంటు ఇవ్వాల్సిందిగా రైతు సంఘం తరపున కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం సహాయ కార్యదర్శి గోపసాని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సీతారామపురం

నెల్లూరు - ప్రకాశం జిల్లాల సరిహద్దులో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం భైరవకోన, సీతారామపురం మండలానికి చెందిన ఘటిక సిద్దేశ్వరం ఆలయాలలో చివరి కార్తీక సోమవారం సందర్భంగా వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీలు వారికి శాలువాలు కప్పి ఆహ్వానించారు. భైరవ కోన లో ఒకే రాతి లో మలచిన అష్ట దేవాలయాలు వద్ద పూజలు నిర్వహించారు. త్రిముఖ దుర్గా బర్గలేశ్వరుని దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం సిద్ధేశ్వరం లోని ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం శివాలయం వద్ద పూజలు, అభిషేకం నిర్వహించి శివుణ్ణి దర్శించుకున్నారు. ఇష్ట కామేశ్వరీ ఆలయంలో అమ్మవారి దగ్గర కుంకుమార్చన చేసి ఇష్ట కామేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీనాయన ఆలయం వద్ద పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

సాగు నీరందించాలని వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి కాలువ కింద, ఉత్తర కాలువ కింద, పొలాలకు సోమశిల నీరు పారించి వరి, ఆరుతడి పంటలు పండించాలని కోరుతూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమశిల డ్యామ్, కలిగిరి రిజర్వాయర్, సంఘం బ్యారేజీ, అల్లూరు చెరువులో 40 టిఎంసిల నీరు ఇప్పుడు ఉందని రెండు లక్షల బోర్లు కూడా ఉన్నాయని ఉన్న నీటిని పొదుపుగా వాడి నాలుగు నెలల వరి, ఆరుతడి పంటలు కావలి కాలువ కింద, ఉత్తర కాలువ కింద, పండించాల్సిందిగా కోరారు. ఇప్పటికే పెన్నానది నుండి సముద్రానికి వృథాగా నీరు పోయిందని, ఈ ప్రాంతాల్లోని చిప్పలేరు నుండి కూడా నీరు వృథాగా పోయిందని కావలి కాలువ కింద, ఉత్తర కాలువ క్రింద, కొన్ని చెరువులు ఇప్పటికీ నిండలేదు అని ఈ పరిస్థితుల్లో రైతుల్లో నీటిని పొదుపుగా వాడే విషయంలో అవగాహన కల్పించాలని కోరారు. సోమశిల ఇరిగేషన్, అగ్రికల్చర్, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వాయంతో నీరు పారించి కావలి కాలువ ఉత్తర కాలువ కింద పొలాలకు వరి ఆరుతడి పంటలు పండించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు టి మాల్యాద్రి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపసాని రమేష్, మండల అధ్యక్షులు పి.సీతారామయ్య, కార్యదర్శి ఎం.రామకృష్ణయ్య, వ్యకాసం బోగోలు తుమ్మల వెంకయ్య, కె.రామస్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి-కావలి : కార్తీక మాసం చివరి సోమవారం ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుల, మతరహిత కార్తీక మాస వినోదాత్మక వన భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐదేళ్ల క్రితం "ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్" కు అనుబంధంగా కావలిలో స్థాపించబడిన కావలి "ఎల్డర్స్ క్లబ్" ఆధ్వర్యంలో "కార్తీకమాస వనభోజనాలు అత్యంత ఉత్సాహంగా , వినోదకార్యక్రమాలు, ఆటల పోటీలు, ప్రబోధాత్మక పాటల ఆలాపనల మధ్య విజయవంతంగా జరిగాయి. క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, అధ్యక్షులు జె.బి.ఎం. నాయుడు, ఉపాధ్యక్షులు కే.గోపీకృష్ణ, సి.శారద, ట్రెజరర్ విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు ఎం.పార్వతీ శంకర్, తెలనాకుల విద్యావతి, సుగుణ మొదలగు సభ్యుల నిర్వహణలోఎల్డర్స్ వయసుకు తగినట్లు వివిధ వినోద భరిత ఆటలపోటీలు జరిగాయి. క్లబ్ సభ్యులు, కావలి ఘంటశాల సూరిశెట్టి రామచంద్రరావు గాన గంధర్వ ఘంటశాల మధుర గానాలను పదివిపించగా, ఉమాశర్మ పి.సుశీలమ్మ పాటలను శ్రావ్యంగా వినిపించారు. ఆటలపోటీలను పూర్తి చేసి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం 1.30 గంటలకు "రుచి -శుచి" గల శాఖాహార భోజనాన్ని ప్రకృతి ఒడిలో హరిత వృక్షాల కింద వడ్డన చేశారు. కార్యక్రమాన్ని ఆర్థికంగా ప్రోత్సహించిన బచ్చు వీరాస్వామి దంపతులకు శాలువాతో చిరు సత్కారం చేశారు. కార్తీక మాసవన భోజనాలను మన పూర్వికులు సంఘీభావం, స్నేహం, సౌహార్థ్రతల పునర్వికాసానికి ఏర్పాటు చేశారని, ఒక కులం పేరుతోగాక కులాతీతంగా తాము ఏర్పాటుచేసుకున్న వనభోజనాలు సంఘటిత శక్తిని పెంపొందిస్తాయని గౌరవా ధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, తమ క్లబ్ నిర్వహించే పలురకాల కార్యక్రమాలను గూర్చి అధ్యక్షులు జెబిఎం నాయుడు వివరించారు.

జ్యూరీ సభ్యునిగా నవజ్యోతి మల్లెన్న

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నంది నాటకోత్సవాల జ్యూరీ సభ్యునిగా కావలి పట్టణానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, డాక్టర్ "డి.ఆర్. నాటకపరిషత్ నిర్వాహకులు ఎ వి మల్లేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డిఆర్ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు మన్నెమేల గోవిందరెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, విశ్రాంత తహశీల్దార్ సూరిశెట్టి హరనాథ్, రెడ్‌క్రాస్ భాద్యులు రవిప్రకాష్, ప్రసంన్నాంజనేయులు, నవజ్యోతి సభ్యులు విజయభాస్కర్, నచికేత్ తదితరులు మల్లేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 167 / 2022
M/s. Srikara Veeranjaneya Chit Funds. Pvt. Ltd., Kavali Branch, rep.by its Legal Manager, Kandlagunta Madhava Rao, being authorized person. - Disputant
Vs
1. Shaik Anwar John
and 5 others - Opponents
Notice
To,
Opp-3. **Battepati Prudvi,** S/o **Srinivasulu,** Occ: Police Constable, 4th Town, Dargamitta Police Station, Nellore City, SPSR Nellore District. resident of Harijanawada, Vavveru Village, Buchireddy Palem Mandal, SPSR Nellore District.
Opp-4. **Kodamala Supriya,** D/o **Lazarus,** Occ: Women Police Station, Nellore City, SPSR Nellore District. resident of West Street, Seetharama Puram Village & Mandal, SPSR Nellore District.
Opp-5. **Korivi Pragna,** D/o **Kishore,** Occ: Women Police Station, Nellore City, SPSR Nellore District. resident of D.No.488, Chimpiri Naidu Peta, Gudur Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే15-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు **ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జలదంకి సురేష్‌బాబు, బి.కాం., ఎల్.ఎల్.బి,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

CHANGE OF SURNAME
I, CHIMAKURTHI VIJAYA LAKSHMI (Old Name) wife of CHEEMAKURTHI SURESH BABU, Resident of H.No 8-100, Kapu Street, NARAYANAREDDYPETA Village, Nellore Rural Mandal, SPSR Nellore Dt., is hereby declare that I have changed my surname as **CHEEMAKURTHI VIJAYA LAKSHMI** (New Name) hereafter call all purpose in future.

CHANGE OF NAME
I, PANDIPATY RAMA MOHAN REDDY (Old Name), Residing at 11-1-189/102, Santhi Nagar, 2nd Line, Kovur Village and Mandal, SPSR Nellore District, A.P., Here by declare that I have changed my name as **PANDIPATI RAM MOHAN REDDY** (New Name) S/o. PENCHAL REDDY

డాక్యుమెంటు పోయినది
చేవూరు శ్రీనివాసులు, తండ్రి **సుబ్బయ్య,** నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటీ, స్టోన్‌హౌస్‌పేట, జీనిగలవీధి, అను నేను నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టరు అయిన నా ఒరిజినల్ రిజిష్టరు **డాక్యుమెంటు నెం. 17005/2004** నెల్లూరు సిటీ కొత్తూరు గ్రామంలోని **సర్వే నెం.2075/1** రులో ప్లాట్ నెం.**1,2,3,** మరియు **23,24,25** మరియు **27,28** ప్లాట్లుకు సంబంధించి అందులోని **విస్తీర్ణం 292 1/2 అంకణములు** స్థలమునకు కలిగిన ఒరిజినల్ రిజిష్టరు **డాక్యుమెంటు నెం.17005/2004 తేది: 28-11-2023** న జీనిగలవీధి నుండి స్టోన్‌హౌస్‌పేట సెంటర్‌కు తీసుకొని జెరాక్స్ కొరకు మోటారు బైక్‌లో పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.
చేవూరు శ్రీనివాసులు, తండ్రి **సుబ్బయ్య,**
జీనిగలవీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు సిటీ.
సెల్: **63625 60257**

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 166 / 2022
M/s. Chalapathi Chit Funds. Pvt. Ltd., Srinivasa Agraharam, Nellore, SPSR Nellore District. - Disputant
Vs
1. Padhudapu Vasu
and 3 others - Opponents
Notice
To,
Opp-2. **Enumula Madhu Babu,** S/o **E. Sameul** Occ: Head Post Office, Kavali Town, SPSR Nellore District.
Opp-3. **Alagani Uma Maheswara Rao,** S/o **Gandhi Babu,** Occ: Junior Assistant, Deputy Executive Engineer, S.P. Sub-Division No-II, Somasila Post., Ananthasagaram Mandalam, SPSR Nellore District.
Opp-4. **Kandipati Lakshmana Rao,** S/o **K.Kondaiah,** Residing at D.No.1-73, Kotha Harijanawada, Pothireddypalem Post, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే15-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు **ఉదయం 11.00 గం॥లకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జలదంకి సురేష్‌బాబు, బి.కాం., ఎల్.ఎల్.బి,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Senior Civil Judge, Gudur
O.S.No. 6/2022
Madireddy Sreenivasulu Reddy @ Seenaiah - Plaintiff
Vs
Kethu Venkatarathnam Reddy - Defendant
Notice to Defendant
Kethu Venkatarathnam Reddy, S/o **Masthan Reddy,** residing at regadapalli Village, Rapur Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది:28-12-2023** కి వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
బోమిడి సంజీవయ్య, బి.ఎ., బి.ఎల్.,
వాదితరపు న్యాయవాది, గూడూరు.
సెల్: **94403 77805**